TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక :21 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శుక్రవారం.15.08.2025 పేజీలు : 8, వెల:రూ.2.00




## భారీ వర్షాలు.. ఉప్పొంగుతున్న చెరువులు



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో జలాశయాలు నిండుకుండల్లా మారాయి. చెరువులు, కుంటలు మత్తడి పోస్తుండటంతో రోడ్ల పై నుంచి వరద పారుతోంది. గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. మహబూబ్‌నగర్‌లో జాతీయ రహదారి తెగిపోయింది. హైదరాబాద్‌లోనూ వరద నీరంతా జంట జలాశయాల్లోకి చేరుతోంది. హిమాయత్‌సాగర్ గేట్లను ఎత్తడంతో మూసీ నది ఉగ్రరూపం దాల్చింది. వరద ప్రవాహం పలుచోట్ల రాకపోకలకు ఆటంకంగా మారింది. సింగూరు నుంచి నీరు విడుదల చేయడంతో ఏడుపాయల వనదుర్గా ఆలయం వద్ద వరద పోటెత్తింది. దాంతో ఆలయాన్ని తాత్కాలికంగా మూసేశారు. మూడ్రోజుల పాటు వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ ప్రకటించడంతో అధికార యంత్రాంగం కూడా అప్రమత్తమైంది.

జంట జలాశయాలు

హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్‌కు భారీగా వరద నీరు వస్తుండటంతో గురువారం హిమాయత్‌సాగర్ రిజర్వాయర్ 10 గేట్లను జలమండలి అధికారులు ఎత్తారు. 10 గేట్లను నాలుగు అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రస్తుతం హిమాయత్‌సాగర్‌కు 19000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా.. 12046 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో ఉంది. మరోవైపు ఉస్మాన్‌సాగర్ (గండిపేట్) రిజర్వాయర్‌కు 2800 క్యూసెక్కుల వరద నీరు వస్తోంది. రిజర్వాయర్ మొత్తం సామర్థ్యం 3.9 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 2.919 టీఎంసీలు ఉంది. పూర్తి స్థాయి నీటి మట్టం 1790 అడుగులు కాగా.. ప్రస్తుతం 1785.50 అడుగులు ఉంది. జలాశయాల గేట్లు ఎత్తినందున పరివాహక ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిపాలనా యంత్రాంగాలు, హైడ్రా, జీహెచ్ఎంసీ, పోలీసు అధికారులతో సమన్వయంతో వ్యవహరించాలని జలమండలి అధికారులను జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి ఆదేశించారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ నది

మూసీ నదికి వరద పోటెత్తుతోంది. పురానాపూల్ వద్ద మూసీ ఉధృతంగా ప్రవహిస్తోంది. జియాగూడ బైపాస్ రోడ్డుపై వరద నీరు వస్తుండటంతో పురానాపూల్ నుంచి లంగర్‌హౌజ్ వైపునకు రాకపోకలు బంద్ అయ్యాయి. మలక్‌పేట్‌లోని మూసారాంబాగ్ బ్రిడ్జి పై నుంచి రాకపోకలు నిలిచాయి. జీహెచ్ఎంసీ అధికారులు మూసీ తీరవాసులను అప్రమత్తం చేశారు. బేగంబజార్ వద్ద పురాతన భవనం కూలింది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా భారీ వర్షానికి వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. హిమాయత్‌సాగర్‌తోపాటు కోట్‌పల్లి, సర్పన్‌పల్లి ప్రాజెక్టుల్లోకి భారీగా వరద నీరు చేరింది. ధారూర్ మండలం గురుదొడ్లలో చెరువుకు గండి పడి పంట పొలాలు నీట మునిగి పైర్లు కొట్టుకుపోయాయి. దాదాపుగా 50 ఎకరాల పంట నష్టం జరిగింది. వికారాబాద్ జిల్లా దోమలో 118.5 మిల్లిమీటర్ల వర్షపాతం నమోదైంది. తాండూర్‌లో పత్తి పంట నీటమునిగింది. వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డి పర్యటించి, పరిస్థితిని సమీక్షించారు.బుధవారం రాత్రి మహబూబ్‌నగర్ జిల్లా మొత్తంగా 81.9 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. చెరువులు, కుంటలు మత్తడి దుంకుతున్నాయి. వనపర్తి జిల్లా పాన్‌గల్ మండల పరిధిలోని నల్లకుంట చెరువు అలుగు పారడంతో రేమద్దుల- కేతెపల్లి రోడ్డుపైకి భారీగా వరద వచ్చింది. నాగర్‌కర్నూల్ పరిధిలో దుందుభి నదికి భారీగా వరద చేరడంతో నీటిమట్టం ప్రమాదకర స్థాయికి చేరింది. పంట పొలాలు మునిగిపోయాయి. మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల మైదానం ముంపునకు గురైంది. నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండల కేంద్రంలో తహసీల్దార్, ఎంపీడీవో, పోలీస్‌స్టేషన్, ఎస్సీ, బీసీ వసతి గృహాలు వరద నీటిలో చిక్కుకున్నాయి.

## ఓట్లపై 'సుప్రీం' తీర్పు ప్రజాస్వామ్య విజయం



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: బీహార్‌లో ఎన్నికల సంఘం విడుదల చేసిన ఓటర్ల జాబితాపై సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం ప్రజాస్వామ్యానికి గొప్ప విజయమని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్ అభిప్రాయపడ్డారు. ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 65 లక్షల ఓటర్ల పేర్లను 48 గంటల్లో ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్‌లో ప్రకటించాలని కోర్టు ఆదేశించడం పట్ల ఆయన ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఓట్ చోరీపై లోక్‌సభలో లేవనెత్తిన ఆరోపణలు ఈ తీర్పుతో రుజువ య్యాయని పేర్కొన్నారు. ఓట్ చోరీపై చర్చించాలంటూ ఆయన పట్టుపట్టినా కేంద్రం స్పందించకపోవడం విచారకరమని విమర్శించారు. ఆధార్ లింక్‌తో 'ఒక ఓటు-ఒక మనిషి' విధానాన్ని అమలు చేయాలన్న రాహుల్‌గాంధీ డిమాండ్‌పై కేంద్ర ఎన్నికల సంఘం స్పందించాలని కోరారు. ఇప్పటికైనా ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరించాలని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సూచించారు. సుప్రీంకోర్టు తీర్పు పట్ల ఆయన హర్షం ప్రకటించారు.

మంత్రి శ్రీధర్‌బాబుకు అభినందలను

పీపుల్ ఇన్ ఏఐ జాబితాలో పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు చోటు లభించడం పట్ల టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్ అభినందనలు తెలిపారు. వంద మంది అత్యంత ప్రభావిత వ్యక్తుల్లో ఆయన ఒకరు కావడం హర్షణీయమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో అన్ని రంగాల్లో అత్యంత ప్రతిభ కనబరుస్తూ ప్రజాపాలన సాగిస్తున్నదని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఏ.ఐ రంగం దూసుకుపోతున్న క్రమంలో ఆయన ఏ.ఐ ఆధారిత కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ అనేక చర్యలు తీసుకుంటున్నారని మహేశ్‌కుమార్ కొనియాడారు.

## నమ్మకం లేకుంటే రాహుల్ గాంధీ రాజీనామా చేయాలి



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: ఈవీఎంలపై నమ్మకం లేకుంటే రాయబరేలీలో రాహుల్‌గాంధీ రాజీనామా చేయాలనీ, అక్కడ బ్యాలెట్ ద్వారా ఎన్నికల నిర్వహణకు తమ ప్రభుత్వం సిద్ధమేనని బీజేపీ ఎంపీ ఎం.రఘునందన్‌రావు చెప్పారు. అక్కడ గెలిచి చూపాలని సవాల్ విసిరారు. బుధవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తమ పార్టీ కార్యకర్తలు డోర్ టూ డోర్ క్యాంపెయిన్ చేసి రాయబరేలీలో 71,977 ఫేక్ అడ్రస్‌లలో దొంగ ఓట్లు గుర్తించారనీ, రాహుల్ గాంధీ ఎన్నికను రద్దు చేయాలని ఈసీకి ఫిర్యాదు చేయబోతున్నామని తెలిపారు. ప్రియాంక గాంధీ గెలిచిన వయనాడ్, బెంగాల్‌లో మమతాబెనర్జీ గెలిచిన స్థానంపైనా, డింపుల్, అఖిలేశ్ నియోజకవర్గాలపైనా తమకు అనుమానం ఉందని చెప్పారు. బెంగాల్, బీహార్ రాష్ట్రాల్లో అక్రమంగా చొరబడ్డ బంగ్లాదేశీయుల ఓట్లను తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. ప్రతిపక్షనేతకు దేశంలోని వ్యవస్థలపై నమ్మకం లేకపోవడం బాధాకర మన్నారు. బ్యాలెట్ పేపర్లకు, ఈవీఎంలకు మధ్య తేడా ఏంటని రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతలు ఎప్పుడైనా శాస్త్రీయంగా స్టడీ చేశారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు సరే ఓడిపోతే తప్పు అని మాట్లాడటం సరిగాదన్నారు.

దేశప్రతిష్టను దిగజార్చే పనిలో రాహుల్‌గాంధీ ఉన్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి ఓపిక ఉంటే తెలంగాణలో స్థానిక సంస్థలను బ్యాలెట్ పేపర్లతోనే పెట్టాలని సూచించారు. ప్రజాస్వామ్యాన్ని అవమానించే రీతిలో, విశ్వాసం లేకుండా వ్యవహరించకూడదని కోరారు.

## దేశంలో యూరియా కొరత లేదనడం అవగాహనా రాహిత్యం



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: దేశంలోనూ, రాష్ట్రంలోనూ యూరియా కొరత లేదనడం బీజేపీ అధ్యక్షులు రామచందర్‌రావు అవగాహనా రాహిత్యానికి నిదర్శనమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇవిగో సాక్ష్యాలంటూ గురువారం మంత్రి ఆయనకు లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వమే యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తోందంటూ ఆయన చేసిన వ్యాఖ్యలను ఖండించారు. 'రాష్ట్రానికి కేంద్రం ఎంత యూరియా కేటాయించింది. ఎంత సరఫరా చేసింది అనే వాస్తవాలను ముందుగా రామచందర్‌రావు తెలుసుకోవాలి' అని సూచించారు. తెలంగాణ రాష్ట్రం లోనే కాదు%ౌ%పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో కూడా యూరియా కొరత ఉందని పేర్కొన్నారు. బీజేపీది రైతు మిత్ర ప్రభుత్వం కాదనీ, రైతు వ్యతిరేక ప్రభుత్వమని ఆయన విమర్శించారు. యూరియాపై మాట్లాడేటప్పుడు అన్ని వివరాలను తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. ఆ తర్వాత సీబీఐ విచారణ వంటి ప్రగల్భాలు పలకాలని మంత్రి హితవు పలికారు.

## నేడు రాష్ట్రవ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాష్ట్రం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. శుక్రవారం వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడనుంది. ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, కలెక్టరేట్లలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. వేడుకల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం ఉదయం 9 గంటలకు గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు. అనంతరం ఆయన రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. శాసనమండలిలో చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. సచివాలయంలో జరిగే వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరవుతారు. కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయం గాంధీభవన్‌లో పీసీసీ అధ్యక్షులు బి.మహేశ్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయమైన తెలంగాణ భవన్‌లో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచందర్ రావు జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద జరిగే వేడుకల్లో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. అక్కడే ఆయన జాతీయ జెండాను ఎగురవేసి ప్రసంగిస్తారు. సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో మఖ్దూంభవన్‌లో ఆ పార్టీ నేత చాడ వెంకటరెడ్డి, టీజేఎస్ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు. ఇప్పటికే జిల్లాల్లో జరిగే వేడుకలకు హాజరయ్యే మంత్రులు, అతిథులు, ప్రజా ప్రతినిధుల పేర్లను వెల్లడిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు జీవో జారీ చేసిన సంగతి తెలిసిందే. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం సాయంత్రం 5.30 గంటలకు రాజ్‌భవన్‌లో ఎట్ హోం నిర్వహిస్తున్నారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు. మంత్రులు, ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

## వచ్చే మూడ్రోజులూ వర్షాలే



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో అక్కడక్కడా భారీ నుంచి అతి భారీ వర్షాలు, ఎక్కువ ప్రాంతాల్లో మోస్తరు వానలు పడే సూచనలు న్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి డాక్టర్ కె.నాగరత్న తెలిపారు. ఈ పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో హెచ్చరికలు మేరకు పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు. ఆరెంజ్ అలర్ట్ జాబితాలో ఆదిలాబాద్, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, కొమ్రంభీమ్ ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, మెదక్, ములుగు, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, వరంగల్ జిల్లాలున్నాయి. ఈ జిల్లాల్లో అక్కడక్కడా భారీ నుంచి అతి భారీ వర్షాలు, ఎక్కువ ప్రాంతాల్లో మోస్తరు వానలు కురిసే అవకాశముంది. ఎల్లో హెచ్చరిక జాబితాలో భద్రాద్రి కొత్తగూడెం, హన్మకొండ, జగిత్యాల, జనగాం, కరీంనగర్, రాజన్నసిరిసిల్ల, సంగారెడ్డి, వికారాబాద్, ఖమ్మం, మహబూబాబాద్, పెద్దపల్లి జిల్లాలున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వచ్చే 48 గంటల పాటు ఆకాశం మేఘావృతమై ఉంటుంది. తేలికపాటి నుంచి మోస్తరు వాన, అక్కడక్కడా భారీ వర్షాలు పడే సూచనలున్నాయి. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయొచ్చు.

తెలంగాణ మీదుగా నైరుతి రుతుపవనాలు చురుగ్గా కొనసాగుతున్నాయి. మరోవైపు వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం స్థిరంగా కొనసాగుతున్నది. దానికి అనుబంధంగా ఉపరితల చక్రవాత ఆవర్తనం సముద్ర మట్టం నుంచి 7.6 కిలోమీటర్ల వరకు కొనసాగుతున్నది. ఈ అల్పపీడనం రానున్న 24 గంటల్లో చురుగ్గా కదులుతూ ఆంధ్రప్రదేశ్‌లోని ఉత్తర కోస్తాంధ్ర %-% దక్షిణ ఒడిశా ప్రాంతాల మధ్య తీరాన్ని తాకే అవకాశముంది. పశ్చిమ బంగాళాఖాతంలో ఏర్పడిన మరో ఉపరితల ఆవర్తనం ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా, తెలంగాణ, ఉత్తర మహారాష్ట్ర, దక్షిణ గుజరాత్ మీదుగా ఈశాన్య అరేబియన్ సముద్రం వరకు సముద్ర మట్టం నుంచి 1.5 కిలోమీటర్ల ఎత్తు నుంచి 3.1 కిలోమీటర్ల ఎత్తు వరకు ఆవరించి ఉంది. దీని ఫలితంగా తెలంగాణలో వర్షాలు పడుతున్నాయి.

గురువారం ఉదయం 8:30 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు రాష్ట్రంలో 300కిపైగా ప్రాంతాల్లో వర్షపాతం రికార్డయింది. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడలో అత్యధికంగా 12.25 సెంటీమీటర్ల అతి భారీ వర్షపాతం నమోదైంది. నిజామాబాద్ జిల్లా రుద్రూర్‌లో పది సెంటీమీటర్లు, మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం వడ్డే కొత్తపల్లిలో 7.4 సెంటీమీటర్ల చొప్పున భారీ వర్షం పడింది. గురువారం మహబూబాబాద్, నిజామాబాద్, ఖమ్మం, కామారెడ్డి, వరంగల్, జనగాం జిల్లాల్లో ఒకటెండ్రు చోట్ల భారీ వర్షం కురిసింది.

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా వడ్డేపల్లి శ్రీనివాసన్ నియామకం



బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాసన్

జగిత్యాల అమృత్ తెలంగాణ ఆగస్టు 14 జగిత్యాల జిల్లా బీజేపీ ప్రధానకార్యదర్శి గా వడ్డేపల్లి శ్రీనివాసన్ నియామకం అయ్యారు. ఇందుకు సంబందించిన ఉత్తర్వుల్ని ఆయన గురువారం అధిష్టానం నుండి అందుకున్నారు. ఈ సందర్భంగా నూతన జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాసన్ మాట్లాడుతూ, తనకి అప్పజెప్పిన పార్టీ బాధ్యతలు క్రమశిక్షణ తో నిర్వహిస్తాను అని, జగిత్యాల జిల్లాలోని ప్రతి గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన మన ఎంపీ అర్వి%శీ%ద్ ధర్మపురి, రాష్ట్ర పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు పైడిపల్లి సత్యనారాయణ రావు ,బీజేపీ జిల్లా అధ్యక్షులు డా రాచకొండ యాదగిరి బాబు లకు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర దేవాదాయ కమిషనర్ వెంకట్ రావు,తో మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి భేటీ

### దేవాదాయ కమిషనర్ కార్యాలయంలో బాసర అభివృద్ధిపై మాస్టర్ ప్లాన్...



హైదరాబాదులో తెలంగాణ దేవాదాయ శాఖ కమిషనర్ను కలిసిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా బాసర ఆగస్టు14 అమృత్ తెలంగాణ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ బాసర జ్ఞాన సరస్వతి దేవాలయం మాస్టర్ ప్లాన్ విషయం . తెలంగాణ రాష్ట్ర దేవాదయ శాఖ మంత్రి కొండా సురేఖ, సమక్షంలో మాస్టర్ ప్లాన్ విషయం చర్చించడం జరిగింది ఈ మాస్టర్ ప్లాన్ అప్రూవల్ కొరకు వచ్చే సోమవారం నాడు ప్రభుత్వానికి పంపుతున్నాము, త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, అప్రూవల్ కోసం పంపాము, త్వరలోనే అప్రూవల్ అవుతుందని కమిషనర్ తెలిపారు.లి ఈ విషయం కాకుండా ముధోల్ నియోజకవర్గం లోని ఇతర దేవాలయాల విషయం కూడా మాట్లాడడం జరిగింది ఇంకా కొన్ని దేవాలయాలు టెండర్ దశలో మరియు ఇతర డిపార్ట్మెంట్లో అప్రూవల్ కొరకు పెండింగ్లో ఉన్నవి వాటిని కూడా తొందరగా పరిష్కరించాలని కోరానైనది వారికి ఆ లిస్టును కూడా అందజేయడం జరిగినట్టు ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి విఠల్ రెడ్డి, తెలిపారు.

## ఓటు చోరీ కి నిరసన చేపట్టిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అదిలాబాద్ జిల్లా సెంట్రల్ లో కొవ్వొత్తులు వెలిగిస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం చేసినటువంటి ఓటు చోరీ నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఎన్టీఆర్ చౌక్ లో కొవ్వొత్తుల కొవ్వొత్తులతో నిరసన చేయడం జరిగింది ఓటు చోరీ చేసిన కేంద్ర ప్రభుత్వాన్ని గద్దదించేలా రాహుల్ గాంధీ చేస్తున్నటువంటి పోరాటాన్ని సంఘీభావంగా శ్రీకాంత్ రెడ్డి నేతృత్వంలో అదిలాబాద్ కాంగ్రెస్ కమిటీ నిరసనను చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో మావల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుదురుపాక సురేష్, కోపరేటివ్ నెంబర్ రహీం ఎన్ ఎస్ యు మండలా అధ్యక్షులు మరుస్కోల గౌతమ్, సీనియర్ నాయకులు నలిమెల నవీన్ రెడ్డి, చారి,సమూలకాన్, రేండ్ల రాజన్న, అప్సర్ ఖాన్,గంగన్న,అలీమ్ ఖాన్, మహేందర్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు

## ఆడే గజేందర్ మర్యాద పూర్వకంగా కలిసిన కుమారి యాదవ సంఘ సభ్యులు కుమారి గ్రామం

### కాంగ్రెస్ పార్టీని ఆదరించింది, గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసే బాధ్యత నాదే - ఆడే గజేందర్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : నేడు నేరడిగొండ పట్టణ కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ మర్యాద పూర్వకంగా కలిసిన నేరడిగొండ మండలంలోని కుమారి యాదవ సంఘం ఈ సందర్భంగా గ్రామంలో గల పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు మరియు గ్రామంలో గల శ్రీ రాజారాజేశ్వర టెంపుల్ మరియు యాదవ సంఘ భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరగా, సానుకూలంగా స్పందించిన ఆడే గజేందర్ గారు ఖచ్చితంగా నిధులు మంజూరు చేస్తా అని గ్రామంలో మందిరంకు మరియు సంఘ భవన నిర్మాణాలకు త్వరలోనే నిధులు మంజూరు చేస్తా అని తెలిపారు ఆయనను కలిసిన వారిలో కుమారి గ్రామ సర్పంచ్ రాజు యాదవ్, బి వెంకటరమణ, శ్రీనివాస్, రాజేందర్, వోర్స శ్రీనివాస్, రవి, రాజారాం, నరేందర్, వేణు, ప్రమోద్ నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆడే వసంత్ రావు, సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, అగ్గు రమేష్, మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## భారీ వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి: -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



మీడియాతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



ప్రాజెక్టును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : భారీ వర్షాలు కురిసి ప్రాజెక్టులు నిండితే అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. గురువారం సాయంత్రం కడెం ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, రాబోవు రోజుల్లో అధిక వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిందని, ప్రాజెక్టు అధికారులు భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రాజెక్టు మట్టాన్ని ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైన మేరకు గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదలని సూచించారు. ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం, ప్రస్తుతం ప్రాజెక్టులో ఉన్న నీరు, ప్రాజెక్టులోకి వచ్చి చేరుతున్న నీరు, దిగువకు వదులుతున్న నీటి వివరాలను ప్రాజెక్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని గేట్లను ఎత్తవలసిన పరిస్థితి ఏర్పడినట్లయితే, ప్రాజెక్టు దిగువన ఉన్న అన్ని గ్రామాలను అప్రమత్తం చేయాలన్నారు. ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో భారీ వర్షాలపై టామ్ టామ్ చేసి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. గేట్లను ఎత్తే ముందు ప్రజలకు తెలిసేలా పరిచేలా సైరన్ మోగించాలని సూచించారు. తప్పకుండా పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు. ప్రాజెక్టు సమీపంలోకి ప్రజలను, చేపలు పట్టే వారిని, రైతులను, పశుకాపరులను, సందర్శకులను, అనుమతించవద్దని అన్నారు. రాత్రి, పగలు అన్నివేళల అధికారులు, సిబ్బంది షిఫ్టులవారీగా ప్రాజెక్ట్ వద్ద ఉండి పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రాజెక్టు పరివాహక ప్రాంతాలలో అలుగులు పారే ప్రదేశాలలో పోలీసు సిబ్బంది గస్తి కాయాలని అన్నారు. ఇప్పటికే అన్ని శాఖల అధికారులు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉన్నారని, విపత్కర పరిస్థితులు ఎదురైతే ఎన్డిఆర్ఎఫ్ బృందం జిల్లాలో సిద్ధంగా ఉందని తెలిపారు అనంతరం ప్రాజెక్టు పవర్ హౌస్ లో ఏర్పాటు చేసిన స్క్రీన్ లో ప్రాజెక్టు పై అమర్చిన కెమెరాల ద్వారా ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా గమనించారు. ప్రతిక్షణం ఈ కెమెరాల ద్వారా ప్రాజెక్టు పరిసర ప్రాంతాలలోనికి ప్రజలు ఎవరైనా వస్తున్నారేమో గమనిస్తూ వారిని అప్రమత్తం చేయాలన్నారు. కడెం ప్రాజెక్టు సందర్శనలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పీ రాజేష్ మీనా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసిల్దార్ ప్రభాకర్, డిఎఫ్ఓ నాగిని భాను, ఎస్ఈ వెంకట రాజేంద్రప్రసాద్, ఈఈ విటల్, డిఈఈ లు నవీన్, వీరన్న, కె.గనేష్ ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వర్షకొండలో హైమస్ లైట్ కోసం భూమి పూజ



భూమి పూజ చేసిన గ్రామస్తులు,బీజేపీ నాయకులు

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ ఆగస్టు 14 మండలంలోని వర్షకొండ గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ నిధులతో సుమారు 1.35000 వ్యయంతో హైమస్ లైటుకు ఇబ్రహీంపట్నం బిజెపి మండల అధ్యక్షుడు బాయ్ లింగారెడ్డి భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు మండలంలోని వివిధ గ్రామాల్లో పది దేవాలయంలో హైమాస్ లైట్లు ఎంపీ నిధులతో వచ్చాయని ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంలో గ్రామ బిజెపి శక్తి కేంద్రం ఇన్చార్జి దగ్గుల అశోక్, బిజెపి నాయకులు డాక్టర్ వేముల శ్రీహరి. మధుర అన్వేష్. ఇబ్రహీంపట్నం విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు మదనపల్లి జలంధర్. మరియు విశ్వబ్రాహ్మణ మను సంఘ సభ్యులు గంగాధర్. సంతోష్. నారాయణ. సాగర్. గంగాధర్. నాగేష్. గంగాధర్. ప్రవీణ్. గంగాధర్. మరియు విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు శేఖర్. రాజేశ్వర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఎర్దండి గోదావరిని పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



ముందు జాగ్రత్త చర్యలు వివరిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్

ఇబ్రహీంపట్నం అమృత తెలంగాణ ఆగస్టు 14 ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి గోదావరినీ జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ విజిట్ చేయడం జరిగింది గత సంవత్సరం వచ్చిన వరదలకు తీసుకున్న చర్యల గురించి తెలుసుకున్నారు వర్షాలు అత్యధికంగా పడే అవకాశం ఉన్నందువల్ల పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు

ఇప్పుడు ముందుగా జాగ్రత్త చర్యలను తీసుకోవాల్సినదిగా అధికారులకు ఆదేశాలు సూచనలు జారీ చేసినారు కలెక్టర్ వెంట అధికారులు గ్రామ ప్రజలు ఉన్నారు

# స్వాతంత్ర్య దినోత్సవం: స్ఫూర్తి, సంకల్పం, సమైక్యత

**వాడేకర్ లక్ష్మణ్ మోటివేషన్ స్పీకర్ ఆనంధిత ఫౌండేషన్ చైర్మన్ నిర్మల్ 9490141824**



వాడే కార్ లక్ష్మణ్, మోటివేషన్ స్పీకర్ ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ నిర్మల్

అమృత్ తెలంగాణ : భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవం కేవలం ఒక జాతీయ సెలవుదినం మాత్రమే కాదుబీ ఇది మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను, సంకల్పాన్ని, మరియు ఐక్యతను స్మరించుకునే సందర్భం. ఈ రోజు, 1947 ఆగస్టు 15న, శతాబ్దాల సుదీర్ఘ పోరాటం తర్వాత మన దేశం స్వాతంత్ర్యాన్ని సాధించింది. ఈ స్వాతంత్ర్యం కేవలం రాజకీయ విముక్తి మాత్రమే కాదు, మన ఆలోచనలు, ఆశయాలు, మరియు భవిష్యత్తును రూపొందించే అవకాశం కూడా.

స్వాతంత్ర్యం – ఒక స్ఫూర్తి

స్వాతంత్ర్యం అనేది మనందరి హృదయాల్లో స్ఫూర్తిని రగిలించే శక్తి. మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, భగత్ సింగ్, రాణి లక్ష్మీబాయి వంటి ఎందరో మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేసి, ఒక ఉన్నత లక్ష్యం కోసం పోరాడారు. వారి ఆదర్శాలు ఈ రోజు కూడా మనల్ని ముందుకు నడిపిస్తాయి. ఈ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, వారి త్యాగాలను స్మరించుకుంటూ, మనం కూడా మన జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి. అది వ్యక్తిగత జీవితంలోని చిన్న మార్పు కావచ్చు లేదా సమాజ శ్రేయస్సు కోసం పెద్ద లక్ష్యం కావచ్చు.

సమైక్యతలో శక్తి

స్వాతంత్ర్య ఉద్యమంలో భారతీయులు ఒకే లక్ష్యం కోసం ఏకమైన తీరు మనకు ఐక్యత యొక్క శక్తిని చాటింది. ఈ రోజు, వైవిధ్యమైన సంస్కృతులు, భాషలు, మతాలు కలిగిన మన దేశం ఈ ఐక్యతను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. స్వాతంత్ర్య దినోత్సవం మనల్ని గుర్తు చేస్తుంది మనం ఎంత విభిన్నంగా ఉన్నా, ఒక దేశంగా, ఒక సమాజంగా కలిసి పనిచేస్తే ఏ లక్ష్యమైనా సాధించవచ్చు.

మన బాధ్యతలు

స్వాతంత్ర్యం అనేది హక్కు మాత్రమే కాదు, బాధ్యత కూడా. ఈ రోజు మనం స్వేచ్ఛను ఆస్వాదిస్తున్నామంటే, దానిని కాపాడుకోవడం, సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావడం మన బాధ్యత. విద్య, పర్యావరణ పరిరక్షణ, సామాజిక న్యాయం, సాంకేతిక అభివృద్ధిఈ రంగాల్లో మనం చేయగల చిన్న చిన్న ప్రయత్నాలు దేశానికి గొప్ప శక్తిని అందిస్తాయి.

ముందుకు సాగడం

స్వాతంత్ర్య దినోత్సవం కేవలం గతాన్ని స్మరించడం కోసం మాత్రమే కాదు, భవిష్యత్తును రూపొందించడం కోసం కూడా. యువతగా, మనం ఆధునిక సాంకేతికత, సృజనాత్మక ఆలోచనలు, మరియు సమష్టి కృషితో భారతదేశాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లవచ్చు. మన దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత మనందరిపై ఉంది.

ఈ 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, మనం కేవలం జాతీయ జెండాన్ని ఎగరవేయడమే కాక, మన హృదయాల్లో దేశభక్తిని, సామాజిక స్పృహను రగిలించుకుందాం. ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేస్తే, మన భారతదేశం ప్రపంచంలో అగ్రగామిగా నిలుస్తుంది. ఈ స్వాతంత్ర్య దినోత్సవం, కొత్త సంకల్పంతో, కొత్త ఆశయంతో ముందుకు సాగే సమయం. జై హింద్!

# బీడీ కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు అందేలా చర్యలు

రాజన్న సిరిసిల్ల :అమృత్ తెలంగాణ: జిల్లాలోని బీడీ కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నేషనల్ స్కాలర్ షిప్ స్కీమ్ క్రింద వీడియో కార్మికుల పిల్లలకి అందించే ఉపకార వేతనాలపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,కేంద్ర కార్మిక శాఖ ద్వారా బీడీ కార్మికులు, లైమ్ స్టోన్ – డోలో మైట్ ఖనిజాల కార్మికులు, మైకా మైనింగ్ కార్మికులు, ఐరన్ ఓర్ , క్రోమ్ ఓర్ మైనింగ్ కార్మికులు, సినీ కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సిరిసిల్ల జిల్లా పరిధిలో బీడీ కార్మికుల పిల్లలందరికీ ఉపకార వేతనాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. 6 నెలల పాటు బీడీ కార్మికులుగా పని చేసిన వారు, వార్షిక ఆదాయం 1,20,000 లోపు ఉన్న వారు ఈ పథకానికి అర్హులుగా ఉంటారని అన్నారు. నేషనల్ స్కాలర్ షిప్ క్రింద 1 నుంచి 4వ తరగతి చదివే పిల్లలకు వెయ్యి రూపాయలు, 5 నుంచి 8వ తరగతి చదివే పిల్లలకు 1500,



9 నుంచి 10వ తరగతి చదివే పిల్లలకు 2 వేల రూపాయలు, ఇంటర్ పిల్లలకు 3 వేల రూపాయలు, డిగ్రీ, పిజి డిప్లమా కోర్సుల చదివే పిల్లలకు 6 వేల రూపాయలు, ఐటిఐ పాలిటెక్నిక్ చదివే పిల్లలకు 8 వేల రూపాయలు, ప్రొఫెషనల్ డిగ్రీ కోర్సులు చేసే పిల్లలకు 25 వేల రూపాయల ఉపకార వేతనం అందుతుందని అన్నారు.

## పేదల పక్షాన ప్రజా ప్రభుత్వం ఉంటుంది: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..

రుద్రంగి :అమృత్ తెలంగాణ: పేదల పక్షాన ప్రజా ప్రభుత్వం ఉంటుందని,రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం రుద్రంగి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో రుద్రంగి మండల పరిధిలో 4 లక్షల 37 వేల విలువ గల 13 ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయానికి ద్వారా పేద ప్రజలకు చికిత్స అనంతరం ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని, అలాగే మన ప్రాంతంలో ఎల్ఓసిల ద్వార అనేకమంది ప్రజలకు అనారోగ్య సమస్యలకు చికిత్స అందించడం జరిగిందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 200 యూనిట్లు ఉచిత విద్యుత్, సన్నం బియ్యం పంపిణి,500 సిలిండర్, ఆడవారికి ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణము, పదేళ్ల కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూసిన ఇందిరమ్మ నిర్మాణాలను పూర్తి అవుతున్నాయని తెలిపారు.

# వన మహోత్సవంలో భాగంగా "మామిడి మధుబన్" లో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : వన మహోత్సవం సందర్భంగా గురువారం స్థానిక సెకండ్ బెటాలియన్ యాపల్‌గూడలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన "మామిడి మధుబన్" లో 600 మామిడి మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐఏఎస్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్, ముఖ్య అతిథులుగా పాల్గొనగా, సెకండ్ బెటాలియన్ కమాండెంట్ నితిక పంత్, ఐపీఎస్, ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్, ఐపీఎస్ తదితర అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ రాజర్షి షా , ఇతర అధికారులు బెటాలియన్ ఆవరణలో "మామిడి మధుబన్" పేరుతో ఏర్పాటు చేసిన విస్తృత మామిడి తోటలో మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమ అనంతరం, బెటాలియన్ సిబ్బందితో కలిసి అత్యవసర పరిస్థితుల్లో స్పందించగల శిక్షణ పొందిన వందమందితో ఎస్డిఆర్ఎఫ్ (SDRF) ఈ బృందం వరదల వంటి అత్యవసర సందర్భాల్లో ప్రజలకు సహాయం చేయడం కోసం ప్రత్యేకంగా శిక్షణ పొందిన డెమోను తిలకించారు. అనంతరం రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ద్వారా శాంతిభద్రతల పరిరక్షణ, ప్రభుత్వ ఆస్తుల రక్షణ తదితర అంశాలపై శిక్షణ పొందిన సిబ్బందిచే డెమో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ "జిల్లాలో అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందనకు సిద్దంగా ఉండేందుకు 24 గంటలూ అప్రమత్తంగా ఉండే బృందాలు సిద్ధంగా ఉండాలని. వర్షాలు, వరదలు, విపత్తుల సమయంలో వీరు ప్రజలకు అత్యవసర సహాయాన్ని అందించాలని పేర్కొన్నారు.

# వచ్చే 24 గంటలు మరింత అప్రమత్తంగా ఉండాలి

**రాష్ట్రం లో భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి:**
**సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయలు విడుదల**
**ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి.**
**సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలి :**
**రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై**
**రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : తెలంగాణ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావు తో కలసి గురువారం సచివాలయం నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ శ్యామలా దేవి లు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పాల్గొన్నారు. సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయలు విడుదల చేసినట్లు తెలిపారు. ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని ,వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు.

వచ్చే 24 గంటలు మరింత అప్రమత్తంగా ఉండాలని

భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జనజీవనానికి ఎలాంటి ఇబ్బంది ఆటంకాలు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పరిస్థితిని గురించి మంత్రి కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వరద సహాయక చర్యలకు జిల్లాకు రూ. కోటి మంజూరు చేయడం జరిగిందని అన్నారు. సెలవుల్లో వెళ్లిన అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేయాలని తెలిపారు.

భారీ వర్షాల వల్ల సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. సీజన్లో వ్యాదులు , అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సూచనల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై, రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రితో పాటు చీఫ్ సెక్రటరీ రామకృష్ణరావు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయిలు విడుదల చేశామని అవసరమైతే మరిన్ని నిధులు విడుదల చేయడానికి సిద్దంగా ఉన్నామని తెలిపారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి విధుల్లో హాజరుకావాలని సూచించారు. రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో, జనజీవనానికి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో వర్షాల ప్రభావం, లోతట్టు ప్రాంతాల పరిస్థితి, వరద ముప్పు ఉన్న ప్రదేశాలపై కలెక్టర్ల నుండి సమాచారం సేకరించారు. అవసరమైన రక్షణ చర్యలు, సహాయక బృందాల మోహరింపు, కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు వంటి అంశాలపై మంత్రి సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావం వల్ల ఎలాంటి ప్రాణనష్టం లేదా ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కడెం ప్రాజెక్టు ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో స్థితిని ఇరిగేషన్ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని, నీటి మట్టం పెరిగిన సందర్భంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారని చెప్పారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ఉన్న గ్రామాల వారీగా తహసీల్దార్లు, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బందిని అప్రమత్తంగా ఉండమని ఆదేశించామని తెలిపారు. అలాగే వైద్య సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండి, అవసరమైన చోట్ల వెంటనే మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి, వర్షాల వల్ల ప్రభావితమైన ప్రజలకు తగిన వైద్య సేవలు అందించాల్సిందిగా ఆదేశించామని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో రక్త సరఫరా కొరత తలెత్తకుండా జిల్లా వ్యాప్తంగా ఈనెల 15 నుండి 21 వరకు బ్లడ్ డొనేషన్ క్యాంపులను నిర్వహిస్తున్నామని తెలిపారు. అత్యవసర పరిస్థితులు, తక్షణ సహాయం కోసం కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్‌ను 24 గంటలు పనిచేసే విధంగా ఏర్పాటు చేశామని, ప్రజలు 9100577132 ద్వారా సమాచారాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. రహదారులు, వంతెనల వద్ద పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైతే వాహన రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేసే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవకునికి దక్కిన అరుదైన గౌరవం

**మానవతవాది కీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎక్స లెన్స్ అవార్డు....**
**అవార్డు అందుకోవడం ఆనందంగా ఉంది డాక్టర్ సపా పండరి,**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డు , ప్రశంస పత్రము అందుకున్న సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం విభాగం చైర్మన్ డాక్టర్ సాప పండరి



జ్యోతి వెలిగిస్తున్న డాక్టర్ సఫా పండరి



డాక్టర్ సాప పండరి తండ్రి భూమన్నను సన్మానిస్తున్న, తెలంగాణ పోలీస్ ఆఫ్ కమిషనర్ మత్తయ్య, హైకోర్టు ప్రముఖ న్యాయవాదులు కదారి రమేష్, డాక్టర్ హిప్నో పద్మకమలాకర్, సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్, ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి ప్రతినిధులు పలువురు శాలువాతో ఘనంగా సన్మానించారు



అవార్డు పొందిన డాక్టర్ సపా పండరి,ని ఘనంగా సన్మానిస్తున్న దృశ్యం

హైదరాబాద్ ఆగస్టు 14 అమృత్ తెలంగాణ సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగే స్వాతంత్ర సంబరాలలో సందర్భంగా, పాలు సామాజిక కార్యక్రమాలు చేపట్టినందుకు ఆర్గనైజేషన్ తరపున"""డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డు"""""డాక్టర్ సాప పండరి, కి తెలంగాణ ఆఫ్ పోలీస్ కమిషనర్ మత్తయ్య, ప్రముఖ న్యాయవాదులు కదారి రమేష్, డాక్టర్ హిప్నో పద్మాకమలకర్, ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్, పలు సామాజిక కార్యకర్తలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డు ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించడమే కాకుండా, డాక్టర్ సాప పండరి తండ్రి ని సన్మానించారు. నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ మాట్లాడుతూ సామాజిక సేవలు, విద్యార్థులకు మత్తు పానీయాలపై అవగాహన సదస్సులు, ఓటు హక్కు పై అవగాహన సదస్సులు, బాల్య వివాహాలు అరికట్టడం, సామాన్యులకు నిర్భాగ్యులకు ఎక్కడ అన్యాయం జరిగినా, సాప పండరి గారు చేసిన కృషికి ఫలితంగా ఈ అవార్డు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు

# రాజీవ్ జ్యోతి యాత్ర కు ఆదిలాబాద్ లో ఘన స్వాగతం పలికిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



స్వాగతం పలుకుతున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా శ్రీపేరంబదూర్ నుంచి ఢిల్లీ వరకు రాజీవ్ జ్యోతి యాత్ర చేస్తున్న దొరయి బృందానికి ఆదిలాబాద్ లో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ సద్భావన జ్యోతి చైర్మన్ ఆర్ దొరయి శాలువాతో ఘనంగా సన్మానించడము జరిగింది. శ్రీకాంత్ రెడ్డి వెంట మావల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుదురుపాక సురేష్, మాజీ కో ఆప్షన్ మెంబర్ రహీం ఎన్ ఐ సి ఐ మావల మండల అధ్యక్షులు మర్సకోళ్ల గౌతమ్, సీనియర్ నాయకులు నలిమెల నవీన్ రెడ్డి, చారి, సమీ ఉల్లాఖాన్ , రేండ్ల రాజన్న, అప్సర్ ఖాన్, గంగన్న, అలీమ్ ఖాన్, మహేందర్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకేంద్రంలో నిర్వహించనున్న 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ముఖ్య అతిథిగా హాజరుకానున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లు పూల మొక్క అందించి స్వాగతం పలికారు.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ జిల్లాకేంద్రంలో నిర్వహించనున్న 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ముఖ్య అతిథిగా హాజరుకానున్న సందర్భంగా గురువారం జిల్లా కేంద్రం లోని పెన్ గంగ గెస్ట్ హౌస్ కు ప్రభుత్వ సలహాదారులు వచ్చిన సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లు పూల మొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం సంబధిత జిల్లా అధికారులతో జిల్లా లో సంక్షేమ అభివృద్ధి పనుల తీరు పై సమీక్ష నిర్వహించారు.

# పరిశ్రమలలో ఉద్యోగులకు భద్రత కల్పించాలి

సూర్యాపేట.అమృత్ తెలంగాణ: పరిశ్రమలలో ఉద్యోగుల భద్రత ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. కలెక్టర్ ఛాంబర్ లో గురువారం ప్రమాదకర పరిశ్రమలు హజార్డ్స్ ఇండస్ట్రీస్ కెమికల్, ఫార్మా పై వివిధ భాగాల ఉన్నత స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భద్రత ప్రమాణాలు పాటించకుండా కంపెనీలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు భాద్యతగా భద్రత నియమ నిబంధనలను పాటించాలని ఆదేశించారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారం ప్రాంతంలో జూన్ 30, 2025న జరిగిన భారీ పేలుడు ప్రమాదం అనంతరం, పరిశ్రమల్లో అమలులో ఉన్న భద్రతా ప్రమాణాలను పునఃపరిశీలించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా నివారించేందుకు చేపట్టే చర్యలపై చర్చించారు.

భద్రతా తనిఖీలు తెలంగాణ ప్రభుత్వం లేబర్, ఎంప్లాయ్‌మెంట్, ట్రైనింగ్ – ఫ్యాక్టరీస్ విభాగం జారీ చేసిన జీ.ఓ.ఆర్ టి.ఎన్ ఓ. 331, తేదీ 04.08.2025 ప్రకారం, జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేసి, వాటి ద్వారా తక్షణమే పరిశ్రమల తనిఖీలు చేపట్టలన్నారు. ఈ క్రమంలో పరిశ్రమలలో తనిఖీలు దశలవారీగా నిర్వహించబడతాయని మొదటి దశలో అన్ని రసాయన మరియు ఔషధ పరిశ్రమలను ఒక నెలలోపు సమగ్రంగా తనిఖీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. కార్మికులకు క్రమం తప్పకుండా భద్రతా శిక్షణ మరియు మాక్ డ్రిల్లులు నిర్వహించాలని కలెక్టర్ స్పష్టంగా ఆదేశించారు. కార్మికుల ప్రాణ భద్రత అత్యంత ప్రాధాన్యం కలిగిన అంశమని ఏ పరిశ్రమ అయినా భద్రతా ప్రమాణాలను నిర్లక్ష్యం చేస్తే, కఠిన చర్యలు




తీసుకోబడతాయని హెచ్చరించారు.

ఈ తనిఖీల ద్వారా సురక్షితమైన పని వాతావరణం కల్పించి, పరిశ్రమల్లో సున్నా ప్రమాద లక్ష్యాన్ని చేరుకోవాలని తెలిపారు. అంతకుముందు ఫ్యాక్టరిస్ డిప్యూటీ ఇన్స్ పెక్టర్ శ్రీదేవి సూర్యాపేట లోని సువెన్ ఫార్మా, పైప్ లైన్ ఇన్ఫ్రస్ట్రక్చర్ లిమిటెడ్, చివ్వేంలలోని రావుస్ ఫార్మా, నల్లబండగూడెం లోని ఫోరస్ ఫార్మా, కోదాడ లోని మేఘ గ్యాస్ లకు తనిఖీ వివరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫైర్ ఆఫీసర్ కృష్ణ రెడ్డి, జి ఎం ఇండస్ట్రీస్ సీతారాం నాయక్, లేబర్ డిప్యూటీ కమిషనర్ అరుణ, బాయిలర్ ఇన్స్పెక్టర్ భీమారావు,ఇండస్ట్రీస్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్ లో గర్భిణీ మహిళకు సుఖ ప్రసవం..

చౌటుప్పల్ రూరల్ :అమృత్ తెలంగాణ: 108 సిబ్బంది సమయస్ఫూర్తి స్పందించడంతో గర్భిణీ మహిళకు అంబులెన్స్ లో సుఖ ప్రసవం నిర్వహించారు. ఈ నేపథ్యంలో చౌటుప్పల్ మండలం మల్కాపూరం గ్రామం మీనాక్షికి పురిటి నొప్పులు రావడంతో 108 సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన 108 సిబ్బంది పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణీని చౌటుప్పల్ సామాజిక ఆరోగ్య కేంద్రంకు మల్కాపురం నుంచి తీసుకొస్తున్న సమయంలో పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో కాన్పు చేయాలని గమనించిన ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ వినయ్ కుమార్ అంబులెన్స్ లోనే గురువారం



ఉదయం 3:35 గంటలకి ప్రసవించారు. ఈ క్రమంలో మీనాక్షి పండంటి ఆడపిల్లకు జన్మనిచ్చింది. ఈ సందర్భంగా తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నప్పటికీ మెరుగైన వైద్యం కోసం చౌటుప్పల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు తీసుకువెళ్లారు. కాన్పు చేసిన ఈఎంటి వినయ్ కుమార్ ను పైలెట్ లింగస్వామి ను కుటుంబ సభ్యులు ప్రశంసించారు.

# ఓట్ చోర్ గద్దె చోడ్ మోడీ :ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆలేరు : అమృత్ తెలంగాణ: భారత ఎన్నికల కమిషన్ ఇష్టానుసారంగా ఓట్లను తొలగిస్తూ మోడీ ప్రభుత్వానికి జేబు సంస్థగా మారిందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆరోపించారు. గురువారం రాత్రి యాదిగిరిగుట్ట పట్టణంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓట్ చొర్ మోడీ గద్దె చోడ్ నినాదాలు ఇస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అండ్ సంజీవరెడ్డి మాట్లాడుతూ.. బీహార్ రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో బిజెపి పార్టీని గెలిపించేందుకే ఎన్నికల కమిషన్ 65 లక్షల మంది ఓటర్లను తొలగించిందని బ్రతికున్న వారిని వలస వెళ్లిన వారిని కాంగ్రెస్ బలంగా ఉండి గెలుపొందే నియోజకవర్గాల్లో ఓటర్లను అక్రమంగా తొలగించారు అన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు ప్రజాస్వామ్యాన్ని



కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ రెండు వారాలుగా ఎన్నికల కమిషన్ చేసిన తప్పులను ఒక్కొక్కటి బయట పెట్టారని ఎన్నికల కమిషన్ వాటికి సమాధానం చెప్పకుండా వారు చెప్పినవన్నీ నిజాలు అంటూ అఫిడేవిట్ కావాలని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఎన్నికల కమిషన్ ఒక రాజకీయ పార్టీలగా వ్యవహరిస్తుందన్నారు. ఎన్నికల కమిషన్ బిజెపి చేతుల్లో కీలుబొమ్మగా మారిందన్నారు. ఒకే వ్యక్తికి ఒకే ఓటు రాజ్యాంగ హక్కును రక్షించేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# దొంగ ఓట్లతో బీజేపీ అధికారంలోకి వచ్చింది

రాజన్న సిరిసిల్ల :అమృత్ తెలంగాణ: దొంగ ఓట్లతో బీజేపీ అధికారంలోకి వచ్చిందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏఐసీసీ పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని పాత బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా గాంధీ చౌక్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు..ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే, సోనియా గాంధీ ఆధ్వర్యంలో బిజెపి ప్రజల ఓట్లను కొల్లగొడుతూ గెలుస్తున్నటువంటి స్థితిగతులను కళ్ళకు గట్టినట్లు వీడియో రూపంలో ప్రజలకు చూపించడం జరిగిందన్నారు.. వీడియో చూసిన ప్రజల మనసుల్లో బిజెపి ఏ విధంగా ఓట్లు కొల్లగొడుతుంధో స్పష్టంగా అర్థం అయ్యిందని తెలిపారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేయడాన్ని చూసి బిజెపి ప్రభుత్వం బయటపడిందన్నారు.. బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో ప్రశ్నించే గొంతుకులను అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించడం తప్పుపడుతూ ఆల్ ఇండియా కాంగ్రెస్ పిసిసి పిలుపుమేరకు దేశంలోని అన్ని జిల్లా కేంద్రాలలో ఓటు చోర్ గద్దె చోడ్ నినాదంతో క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఒక ఇంట్లో హౌస్ నెంబర్ లేకుండా 200 ఓట్లు మరో ఇంట్లో ఒకే ఇంటి నెంబర్ తో 80 ఓట్లు ఏ విధంగా వచ్చారయని బిజెపి ఎన్నికల కమిషన్తో కుమ్మక్క




అయిందని పేర్కొన్నారు . రాహుల్ గాంధీ ఎన్ని ప్రశ్నలు సంధించిన ఎన్నికల కమిషన్ నుండి కనీసం సమాధానం కూడా రావడం లేదు అన్నారు. రాష్ట్రాల్లో లక్షల ఓట్లు అక్రమంగా ఎన్నికల కమిషన్ చేర్చితే రాహుల్ గాంధీ పోరాటం వల్ల వాటిని తొలగించడం జరుగుతుందని అన్నారు.. దేశవ్యాప్తంగా ప్రజలకు బిజెపి ప్రభుత్వం చేస్తున్న ఓట్ల దొంగతనాన్ని కళ్లకు కట్టినట్టు చెప్పడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో గ్రామ గ్రామాన ఓటు చోర్ గద్దె చోడు నినాదంతో సంతకాల సేకరణ చేసి రాష్ట్రపతికి పంపించడం జరుగుతుందని అన్నారు.. బిజెపి ప్రభుత్వం అబద్ధపు పునాదులపై ప్రభుత్వాన్ని నడుపుతుందని పేర్కొన్నారు. భారత్ జోడోయాత్ర ద్వారా రాహుల్ గాంధీ ప్రజల్లో అసమానతలు రూపుమాపడానికి పాదయాత్ర చేశారని పేర్కొన్నారు.


# బొద్దింకలతో నిండిన గదిలో జాన్వీ బంధిఖానా



బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో క్షణం తీరిక లేకుండా ఉంది జాన్వీ కపూర్. ఈ యంగ్ బ్యటీ నటించిన మిలీ ఎట్టకేలకు నవంబర్ 4న పెద్ద తెరపైకి వచ్చింది. పాజిటివ్ సమీక్షలతో మిలీ బాక్సాఫీస్ వద్ద బాగానే రాణించిందని ట్రేడ్ వెల్లడించింది. మత్తుకుట్టి జేవియర్ దర్శకత్వం వహించిన ఈ సర్వైవల్-థ్రిల్లర్ లో సన్నీ కౌశల్ - మనోజ్ పహ్వా కూడా ప్రధాన పాత్రలు పోషించారు. ఇది మలయాళ భాషా చిత్రం హెలెన్ కి రీమేక్. ఈ సినిమాని జాన్వీ తండ్రి బోనీకపూర్ స్వయంగా నిర్మించడం ఆసక్తికరం. పాపా బోనీ నిర్మాతగా మొదటి సహకారం జాన్వీకి చాలా ప్రత్యేకమైనది. తన స్పెషల్ సర్వైవల్ డ్రామాను ప్రచారం చేస్తూ తాజాగా జాన్వీ చెప్పిన ఓ సంగతి యువతరంలో హాట్ టాపిగ్గా మారింది. తాను బొద్దింకలతో నిండిన గదిలో ఎందుకు బంధించబడాలనుకుంటోందో జాన్వీ ఈ ఇంటర్వ్యూలో వివరించింది. ఒకవేళ బొద్దింకలతో నిండిన గదిలో బంధించబడితే లేదా మిలీ సినిమాలో లాగా ఫ్రీజర్ లో బంధించబడితే..? ఈ రెండిటిలో ఏది బెస్ట్.. మీరైతే ఏం చేస్తారు? మీ ఫీలింగ్ ఏంటీ? అంటూ హోస్ట్ జాన్వీ కపూర్ ని సరదాగా ప్రశ్నించారు. దానికి జాన్వీ ఆసక్తికర సమాధానం ఇచ్చింది. నేను ఫ్రీజర్ లోకి తిరిగి వెళ్లలేను. నేను బొద్దింకలతో నిండిన గదిలో బంధించబడితేనే బెటర్ అని చెప్పింది. ఫ్రీజర్లో ఉండటం చాలా కష్టంగా ఉందని కూడా జాన్వీ తెలిపింది. జాన్వీ కపూర్ మిలీ కథాంశం ఆసక్తికరం. ఒక ప్రముఖ ఫాస్ట్ ఫుడ్ ఫ్రాంచైజీలో వెయిటర్ గా పనిచేసి 48 గంటలకు పైగా ఫ్రీజర్ లో బంధించబడిన ఒక అమ్మాయి కథేమిటన్నది తెరపై చూపించారు. ఈ థ్రిల్లర్ కాన్సెప్ట్ లో జాన్వీ ఎమోషనల్ పెర్ఫామెన్స్ తో కట్టి పడేసిందని క్రిటిక్స్ ప్రశంసించారు.

# ఆ రెండు విమర్శలకు ఊర్వశి గట్టి సమాధానం

కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో రెండు రోజుల పాటు సందడి చేసిన ఊర్వశి రౌతేలాను ఈ రెండు విషయాల పట్ల సోషల్ మీడియాలో తీవ్రంగా ట్రోల్ చేస్తున్నారు. దాంతో ఊర్వశి స్పందించింది. బాలీవుడ్ బ్యూటీ ఊర్వశి రౌతేలా మరోసారి వార్తల్లో నిలిచింది. ఈ ఏడాది ఆరంభం నుంచి దబిడి దిబిడి పాటతో తెగ వార్తల్లో నిలుస్తున్న ఈ అమ్మడు తాజాగా కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో సందడి చేసింది. అక్కడి రెడ్ కార్పెట్‌పై హొయలు పోతూ ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. అంతే కాకుండా పలు ఇంటర్వ్యూలు ఇవ్వడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. బాలీవుడ్‌లో ఎంతో మంది స్టార్స్ ఉండగా కేన్స్ రెడ్ కార్పెట్‌పై నడిచే అవకాశం తనకు దక్కడం పట్ల ఊర్వశి రౌతేలా చాలా సంతోషంగా ఉంది. సోషల్ మీడియాలో ఈమె కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ ఫోటోలు, వీడియోలు తెగ సందడి చేస్తున్నాయి. ఇదే సమయంలో ఈమె గురించి ట్రోల్స్ కూడా పెద్ద ఎత్తున వస్తున్నాయి. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో రెడ్ కార్పెట్‌పై ఊర్వశి రౌతేలా నడిచిన సందర్భంలో ధరించిన డ్రెస్ గతంలో ఐశ్వర్య రాయ్ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో పాల్గొన్న సమయంలో ధరించిన డ్రెస్‌ను పోలి ఉంది అంటూ పలువురు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఈ విషయంపై స్వయంగా ఊర్వశి స్పందించాల్సి వచ్చింది. అంతే కాకుండా ఊర్వశి రౌతేలా పొడవాటి డ్రెస్‌ను ధరించి వేదిక వద్ద ఫోటోలకు ఫోజ్‌లు ఇచ్చేందుకు చాలా సమయం తీసుకుంది. దాంతో మెట్ల వద్ద చాలా మంది అసౌకర్యంకు గురి అయ్యారు. ఆమె మెట్లకు అడ్డుగా ఉండటంతో పాటు, ఆమె డ్రెస్ పెద్దగా ఉండటం వల్ల ఇతర సెలబ్రిటీలు ఇబ్బంది పడ్డారు అంటూ నెటిజన్స్ అసహనం వ్యక్తం చేశారు. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో రెండు రోజుల పాటు సందడి చేసిన ఊర్వశి రౌతేలాను ఈ రెండు విషయాల పట్ల సోషల్ మీడియాలో తీవ్రంగా ట్రోల్ చేస్తున్నారు. దాంతో ఊర్వశి స్పందించింది. తాను ఎవరినో ఫాలో కాలేదు, నాకంటూ ప్రత్యేక శైలి ఉంది, నా స్టైల్‌లో నేను కేన్స్‌లో కనిపించాను. కొందరు కావాలని నా డ్రెస్‌ను, నా స్టైల్‌ను కాపీ అంటూ ప్రచారం చేయడం చూస్తూ ఉంటే ఆశ్చర్యంగా ఉందని ఊర్వశి రౌతేలా అసహనం వ్యక్తం చేసింది. నన్ను నకిలీ అంటూ ప్రచారం చేస్తున్న వారి గురించి తెలుసు. కానీ నేను ఎప్పుడూ నకిలీ కాదు, నేను ఒరిజినల్ అంటూ ఊర్వశి చెప్పుకొచ్చింది. ఊర్వశి రౌతేలా నకిలీ అంటూ కొందరు చేస్తున్న ట్రోల్స్‌కి గట్టి సమాధానంను ఇచ్చింది. ఇదే సమయంలో మెట్లకు అడ్డుగా ఉన్నావు అంటూ చేస్తున్న



విమర్శలపై కూడా ఊర్వశి రౌతేలా స్పందించింది. నా ఫోటో షూట్ కారణంగా మెట్ల దారిని బ్లాక్ చేశానంటూ కొందరు విమర్శలు చేస్తున్నారు. కానీ ముందుగానే నేను అక్కడ ఫోటోలను దిగేందుకు అనుమతి తీసుకున్నాను. కేన్స్ వేడుకలో పాల్గొన్న సమయంలో నేను అక్కడి ప్రతి రూల్ పాటించాను, అక్కడి వారి నిర్ధేశం ప్రకారం నడుచుకున్నాను. అక్కడి వారిని గౌరవిస్తూ, అక్కడ నిబంధనలను గౌరవిస్తూ నేను రెడ్ కార్పెట్ పై వాక్ చేశాను అంటూ చెప్పుకొచ్చింది. కొందరు కావాలని తనపై తప్పుడు విమర్శలు చేస్తున్నారని ఊర్వశి రౌతేలా అసహనం వ్యక్తం చేసింది. ఇలాంటి ట్రోల్స్ పట్టించుకోను, మీరు నన్ను ట్రోల్ చేసినంత మాత్రాన నేను మిమ్ములను ట్రోల్ చేయడానికి డబ్బు వృధ్ధా చేసుకోను అంటూ ఊర్వశి రౌతేలా గట్టి కౌంటర్ ఇచ్చింది.

# మళయాళ భామ 'కుమారి'గా వస్తుంది..!

మళయాళంలో తన నటతో మెప్పిస్తూ వస్తున్న ఐశ్వర్య లక్ష్మి ఈమధ్య తమిళ సినిమాల్లో కూడా సందడి చేస్తుంది. తెలుగులో గాడ్సే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది ఐశ్వర్య లక్ష్మి. రీసెంట్ గా పొన్నియిన్ సెల్వన్ 1 సినిమాతో కూడా అమ్మడు ఆకట్టుకుంది. సినిమాలో తన పోర్షన్ వరకు అదరగొట్టేసింది ఐశ్వర్య. సినిమాలే కాదు ఓటీటీ వెబ్ సీరీస్ లతో కూడా ఆడియన్స్ ని అలరిస్తుంది అమ్మడు. ఇటీవలే అమ్ము అంటూ ఓ తెలుగు వెబ్ సీరీస్ తో వచ్చిన ఐశ్వర్య లక్ష్మి ఆ సినిమాతో ప్రశంసలు అందుకుంది. ఆ మూవీ తర్వాత కొద్దిపాటి గ్యాప్ తోనే మరో మూవీతో వస్తుంది ఐశ్వర్య. ఈసారి కుమారి అంటూ ఒక మైథలాజికల్ ఫాంటసీ మూవీతో వస్తుంది. ఈ మూవీని నిర్మల్ సహదేవ్ డైరెక్ట్ చేశారు. నెట్ ఫ్లిక్స్ లో ఈ సినిమా నవంబర్ 18 శుక్రవారం రిలీజ్ అవుతుంది. అమ్ము సినిమాతో ఒక ఇంప్యాక్ట్ క్రియేట్ చేసిన ఐశ్వర్య లక్ష్మి కుమారితో కూడా అలరిస్తుందని అంటున్నారు. ఇప్పటికే నెట్ ఫ్లిక్స్ లో వస్తున్న కుమారి మూవీ టీజర్ ట్రైలర్ ఈ సీరీస్ పై ఆసక్తి కలిగించాయి. థియేటర్ లోనే వస్తేనే కాదు తమకు నచ్చిన కంటెంట్ ఎక్కడ రిలీజైనా సరే చూసేస్తున్నారు ప్రేక్షకులు. ముఖ్యంగా సినిమా టికెట్ల రేట్లు పెరగడం..

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# మరోసారి బోల్డ్ గా ఒంపుల్ని ప్రదర్శించిన ఇషా



టాప్ మోడల్ కం నటి ఇషా గుప్తా పరిచయం అవసరం లేదు. గ్లామర్ షో విషయంలో హద్దులు చెరిపేసి చెలరేగడం ఈ సీనియర్ బ్యూటీ ప్రత్యేకత. ఇన్ స్టా వేదికగా ఇషాగుప్తా ఎప్పటికప్పుడు చెలరేగి అందాలు ఆరబోస్తుంది. తాజాగా ఇషా షేర్ చేసిన బోల్డ్ ఫోటోషూట్ అంతర్జాలంలో దుమారం రేపుతోంది. ఇషాజీ మరోసారి తనదైన శైలిలో చెలరేగారు. ఈషా గుప్తా జెన్నీ ప్యాక్ మన్ ప్లాటినం గ్రే సీక్విన్డ్ గౌలో వజ్రంలా మెరుస్తోంది. ఫ్లోర్-లాంగ్ గౌనులో త్రీక్వార్టర్ లెంగ్త్ డ్రాప్డ్ స్లీవ్ లో గ్లామర్ ని ఆవిష్కరించిన తీరు కుర్రకారుకు మైండ్ బ్లాక్ చేస్తోంది. మోడల్ కం నటి పర్యావరణవేత్త అయిన ఈషా గుప్తా నటిగా ఇప్పటికే బాలీవుడ్ లో తనదైన ముద్ర వేసింది. తిరుగులేని ఎనర్జీతో స్టైల్ ఐకాన్ గా వెలుగులు విరజిమ్ముతోంది. తన స్టైల్ పై రెగ్యులర్ అప్ డేట్ లతో ఈషా ఇప్పటికే 13 మిలియన్లకు పైగా ఇన్ స్టాగ్రామ్ ఫాలోవర్ల ఫాలోవర్ లను సంపాదించింది. ఈషా గుప్తా నిరంతర ఫ్యాషన్ సెన్స్ పై నేటితరంలో డిబేట్లు సాగుతుంటాయంటే అర్థం చేసుకోవాలి. తాను ఎంచుకున్నది ఎత్నిక్ వేర్ అయినా... ఆరు గజాల పవిట కొంగుతో చీరలో అయినా.. అందమైన గౌనులో అయినా తన డ్రెస్సింగ్ సెన్స్ నుంచి కళ్లు తిప్పుకోవడం అంత ఈజీ కాదు. ఈషా గుప్తా జెన్నీ ప్యాక్ మన్ ప్లాటినం గ్రే సీక్విన్డ్ గౌలో ఒంపులు రంగరించిన తీరుపై చర్చా సాగుతోంది. ఇషాజీ ఫ్యాషన్ ప్రపంచపు మహారాణి. రక రకాల ఫ్యాషన్ దుస్తులకు స్టైలింగ్ చేస్తూ మోడల్ గా అదరగొడుతుంటుంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com